డిస్ట్రిబ్యూటర్లు మహమ్మద్ ఇబ్రహీం & కో, ప్రైవేట్ లిమిటెడ్, 7/8 బీచ్ రోడ్, మద్రాసు-2 * జనరల్ రేడియో & అపరేటస్ లిమిటెడ్ 1-18, మౌంట్ రోడ్, మద్రాసు * ఆడిసన్ & కో లిమిటెడ్ 158 మౌంట్ రోడ్, మద్రాసు-2 * కావా గ్లాస్ & క్రోకరీస్ ప్రైవేట్ లిమిటెడ్, 52, శేషరాజ మొదలియార్ వీధి, మద్రాసు * స్పెన్సర్ & కో, లిమిటెడ్, 1/153, మౌంట్ రోడ్, మద్రాసు-2 * రోనియో లిమిటెడ్, 35, మౌంట్ రోడ్, మద్రాసు

లిప్టన్ LAOJEE లావోజ్ టీ
LIPTON'S LAOJEE THE DUST TEA FOR THE HOTEL
లావోజ్ టీ LAOJEE కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి

గంటల పంచాంగం

శ్రీశుభకృతు సం॥ భాద్రపద బ॥ చతుర్థశి 1962వ సం॥ సెప్టెంబరు 27 గురువారం రోజు చతుర్థశి రా॥ 10 38 పూర్వాషాఢ రా॥ 6-22, వర్జ్యం రా॥ 2-28 ల 4-16 కు.

బ॥ అమావాస్య సెప్టెంబరు 28 శుక్రవారం రోజు అమావాస్య రా॥ 1 9 ఉత్తరషాఢ రా॥ 9-23 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఉచితలేఖిని యువరించిన
కళకళ మనుచియున్నను కవ మనుంబుని కలిగి కా
కొంబుల కలి చేయుచుకి
మకాలుంబును కరకుకళ్యకరుం శెట్లన్,
(మహాభారతము)

శ్రీశుభకృతు సం॥ భాద్రపద బ॥ చతుర్థశి
గురువారం

రాజాజీ యాత్ర

అణ్వస్త్ర పాటవపరీక్షలను అగ్రరాజ్యాలచేత ఆపించే ప్రయత్నంతో రాజాజీ రాయ బారవర్గం అమెరికాకు బయలు దేరిపోయింది. ఇట్లాగే శ్రీదేబర్ నాయకత్వాన ఇంకో రాయ బారవర్గం రేపు 28 న మాస్కోకు బయలు దేరిపోతున్నది. ఇప్పుడు ఈ రాయబారవర్గాల ప్రయత్నం ఫలిస్తుందా ఫలించదా అన్నది ఇక్కడ సమస్య కాదు. 400 కోట్ల మంది భారత ప్రజలు ఈ విషయంలో ఏమనుకుంటున్నారో ఈ రెండు రాయబార వర్గాలు అటు రష్యాకు, ఇటు అమెరికాకు తెలియజేస్తాయి. ఈ పాటవపరీక్షలను ఆపవలసిందిగా అర్థిస్తాయి. అప్పుడు ఆ రాజ్యాలు ఈ మాట వినడము, వినకపోవడము అంతా ఆ దేశాల మీద వుంది. కాని ఇంతవల్ల భారత ప్రజల అభిప్రాయమే గాక ప్రపంచప్రజల అభిప్రాయం ఏమిటో కూడా ఈ అగ్రరాజ్యాల నాయకులకు తెలుస్తుంది.

ఒక్క భారతదేశంలోగాక ప్రపంచంలో అన్ని దేశాలలోను సామాన్య జనం ఈ అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణను కోరుకున్నారు. దీనిని రష్యాగాని అమెరికాగాని కాదనడంలేదు. ఆ రాజ్యాలు కూడా తమకు సమీప్తత కృషి చేస్తూనే వున్నాయి. కాని ఫలితత మాత్రమే కన్పించడంలేదు. తత్కారణంగా అణ్వస్త్ర పరీక్షల దారిని అణ్వస్త్ర పరీక్షలు పాడుతూ ప్రపంచంలో వాతావరణాన్ని విషమయం చేస్తున్నాయి. ఇది ఈ మానవ జాతి క్షేమంపట్ల ఈ రాజ్యాలు నేరం చేస్తున్నట్లే అవుతున్నది

ప్రతి రాజ్యానికి తన్ను తాను ఇతర రాజ్యాలనుంచి రక్షించుకునే హక్కువుంది. అయితే అందుకోసం ప్రపంచాన్ని విషమయంచేసే అధికారంకూడా వారికి వున్నదా అన్నదే ప్రశ్న. శ్రీమాన్ రాజాజీ అట్టి హక్కు ఆ రాజ్యాలకు లేదని అంటున్నారు, అది నటబలు కూడాను

ఇందులోవున్న ఒక విచిత్రాన్ని ఇక్కడ గమనించవలసివుంది. ప్రపంచంలో శాంతిని, సభ్యతను రక్షించడం కోసం ప్రజలు సుఖంగా జీవించడం కోసం స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛను కాపాడడంకోసం ఈ పరీక్షలు అవసరమౌతున్నట్లు ఈ అగ్రరాజ్యాలు పేర్కొంటున్నాయి కాని ఈ పరీక్షల వల్ల ప్రజలఆరోగ్యము, సుఖము సర్వము పాడైపోతాయని, ఈ రకం అస్త్రాల నిమిత్తం ఖర్చు పెట్టే డబ్బుతో బడుగు దేశాలకు సహాయం చేస్తే ప్రపంచం అనతికాలంలో భూతల స్వర్గం కాగలదనికూడా ఈ రాజ్యాలే అంటున్నాయి. ఈ రెండు రకాల అభిప్రాయాలకు ఎట్లా పొంతన కుదురుతుందో మాత్రం వీరు చెప్పడంలేదు.

అసలు రహస్యం వీటంతకు ఈ అగ్రరాజ్యాలలో ఒకటిఅంటే ఒకటిభయంతో అనుమానంతో కొట్టుకుపోతున్నది. ఎవరి బలం ఎక్కువఅయిపోతుందో అని ఏ రాజ్యానికి ఆ రాజ్యం ఈ పరీక్ష సాగిస్తున్నది. అయితే ఈ అస్త్ర విజ్ఞానం పెరుగుతున్నకొద్దీ, ఈ బాంబుల పరిమాణమూ బలము పెద్దవై ప్రపంచానికి ఉత్పాతాన్ని ఇవి అధికం చేయగల పరిస్థితి ఏర్పడుతున్నది. అందువల్లనే ప్రపంచంలో విజ్ఞానులంతా ఈ అణ్వాయుధ పరీక్షలను ముందు ఆపివేయవలసిందిగా కోరుతున్నారు.

ఇప్పుడు భారతదేశం నుంచి బయలుదేరిన రాజాజీ రాయ బారం తప్పకుండా ఇదే. ఈ రాయబారవర్గం సర్వ దేశాల్ల ప్రజలకు అనువివరహితమైన ప్రపంచాన్ని సమకూర్చి పెట్టడం కోసం బయలు దేరింది వీరికి విజయం కలుగాలని అంతా ఆశిస్తారు. కాని అది అంత తేలిగ్గా సాధ్యమయ్యే విషయమా! అగ్రరాజ్యాలు ఈ రాయబారులు మాటలు వింటాయా? వినవచ్చు! వినక పోవచ్చు. కాని పురుష ప్రయత్నం మాత్రం మానుకోకూడదు. ఒక చెడ్డపని జరుగుతున్నప్పుడు, దానిని మాన్పించడం కోసం అంతా ప్రయత్నిం చేయవలసివుంది ఆ ప్రయత్నం లక్షణమే ఈ రాయబారం.

ఈ రాయబారం రాజాజీ ముఖతః జరగడం పెద్ద విషయం. ఆయన తన అఖండమైన ప్రతిభా విశేషంతో ఏదో కొంతమేలు సాధించుకు రావచ్చునన్న ఆశకు కల్గితే అందులో ఆశ్చర్యంలేదు. ఇప్పుడు జెనీవా మంతనాలలో అందని ప్రతి సూత్రాన్ని రాజాజీ అమెరికాలో, బ్రిటన్‌లో, ఫ్రాన్సులో, సమితిలో, అవసరమైతే మాస్కోలో ఒకరకగల మంతనాలవల్ల గనుక గోచరిస్తే ప్రపంచానికి అంతకన్నా కావలసిందివుండదు. ఇట్లా ఈ రాయబారంవల్ల అట్టి సూత్రం ఏమన్నా కుదిరిందో అప్పుడు, సర్వమైన నిశాయుధీకరణ వ్యవహారము కాని అంతట అదే తేలిగ్గా పరిష్కార మౌతుంది

అందువల్ల ఈ మహాకృతిలో భగవంతుడు రాజాజీకి అండగా వుండగలడని, అన్ని రాజ్యాల మధ్యను సామరస్యాన్ని కుదర్చడానికి జరుగుతున్న ఈ ప్రయత్నం కృతకృత్యం అయ్యే విధంగా తోడ్పడగలడని ఆశించవలసివుంది

లావోస్‌నుంచి సేనల ఉపసంహరణ

గ్రోమికో-రస్క్ చర్చలు

జెనీవా, సెప్టెంబరు 26: లావోస్‌లోని ఈ సైన్యాలను, అధికారులను, ఆర్థికపరమైన సాయాలను అమెరికా తప్పక ఉపసంహరించుకు వలుంటుందని విదేశాంగ శాఖప్రతినిధి చెప్పారు. జెనీవా వస్తుందం లావోస్‌లో అన్ని పరాయి సేనల సేవలకు తర్జుమందన్నారు

రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికోను అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ కలిసి మాట్లాడినప్పుడు లావోస్ నుంచి కమ్యూనిస్టు రాజ్యాల సేవలు కూడా ఆరోజుకు నిష్క్రమించాలని స్పష్టం చేశారు ఉభయులు 100 మి. పేపు చర్చించుకున్నారు.

కమ్యూనిస్టు సేవలు అసలు వెళ్ళుదిగా కదిలిపోతున్నందుకు అమెరికా ఆందోళన చెందుతో అదని అమెరికా ప్రతిధి అన్నారు. పోతాయిట్ ఉపసంహరణ జరుగుతోందని తప్పకుండా కదిలిం దన్నారు.

అమెరికాలో అయూబ్ ఎత్తుగడలు:

ఆయుధాలకోసం వచ్చి కాశ్మీర్‌పై రెచ్చగొట్టేందుకు యత్నాలు

మిగ్ పేరుచెప్పి మిగులు విమానాలతైంకర్యానికి కృషి

వాషింగ్టన్, సెప్టెంబర్ 25: కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ వాదం బలపడేందుకు సహాయ పడవలసిందని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న అర్థించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది

కాలిఫోర్నియా మహాసభలో పాల్గొన్న వ్యక్తులకు తిరిగివెళుతూ "అవధికారక" జాతీయతో అమెరికా పర్యటన అయూబ్ కొలంబియాలోని న్యూయార్క్‌లో శ్రీ కెనెడీని నిన్న కలుసుకొన్నారు అనంతరం యాక్కడకు వచ్చారు, రక్షణ మంత్రి శ్రీ రాబర్ మెక్నామారా, అంతరాయ అభివృద్ధిసంస్థ అధిపతి శ్రీ హామిల్టన్‌లతో సహా పలువురితో చర్చిస్తున్నారు.

పాకిస్తాన్‌కు అమెరికానుంచి మరింత ఆర్థికసహాయం పంపాలనడం కొనడం అయూబ్ రాష్ట్రపతి అత్యావశ్యకమైన భారత్ కు మిగ్ విమానాలు పంపకుండా అడ్డుకోవడం అమెరికా ఆయుధాలు ఎక్కువ అవుతున్నాయి ఇవి మరలి చమయిన మరి మొంతి కాశ్మీర్‌పై పాకిస్తానుకు అమెరికా సహాయం సమకూర్చుకోవడం ద్వారా ప్రభావంకూడా పొగిస్తున్నారు

ఇదివరకు ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు కాశ్మీరును స్వాధీనపరచేందుకు పాకిస్తాన్ తమకు తమకు తమకు అమెరికా ఆయుధాలు ఇస్తోందని కాని అమెరికాకాదు యుద్ధం 'పద్ధతిలో' చూడలేదు.

కాశ్మీర్ సమస్యలో భద్రతామండలి లో కాశ్మీర్ పై చర్చ సమయంలో అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవన్సన్ శ్రీలంక విమానాలు భారత్-అమెరికా సంబంధాలు కొంత ఇబ్బందికి వచ్చి తర్వాత సాధారణ కాశ్మీర్ మధ్య శాంతిప్రతీకలు పడిచి తీవ్రతరాలు కొంత తగ్గాయి.

మొన్న మధ్య జెనీవాలో శ్రీ స్టీవన్సన్ శ్రీ మెక్నామారా, శ్రీ డీన్‌రస్క్ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ ఎం. ఎం. శ్రీ పరేశ్, మంత్రి శ్రీ భుట్టో, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. జాయ్, ఇతర కార్యదర్శులు మాటి తరాయిగింది చెప్పారు

శ్రీ పరేశ్ ఎంతో జాగ్రత్తగా అరోగ్యం క్రమంగా కోలుకుంటున్నట్లు తేలుస్తోంది

కామరాజ్ జన్మదినోత్సవం

నగర ప్రముఖుల సన్మానం

మద్రాసు, సెప్టెం 26 మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ 60 వ జన్మదినోత్సవం సందర్భంలో మద్రాసులోని 60 మంది నగర ప్రముఖ వివిధ వర్గాలు ఈ నెల 27 వ తేదీ సాయంకాలం నాలుగు గంటలకు శ్రీ కామరాజ్ నివాసానికి వెళ్లి ఖద్దరుదుస్తులను, శిష్టాలను సమర్పించి గౌరవిస్తారు. శ్రీ వీయెస్ చండీ రాయ్, శ్రీ వి. కామరాజ్ సమక్షం దీనికి అధ్యక్షత వహిస్తారు

ఈ కార్యక్రమం ఆరంభదశలో ఎనిమిది

అహోబిల మఠం ఆస్తుల వినియోగం

సర్వోన్నతకు మద్రాస్ ప్రభుత్వం ఉత్తర్వు

తిరుపతి, సెప్టెంబరు 25 అహోబిల మఠం ఆస్తుల వినియోగము సూర్యి విధానం ఉపకరించిన ధర్మాలయాలకు మరమ్మతులకు ఆదేశించినట్లు మద్రాస్ ఆర్థికమంత్రి శ్రీ తులు ధర్మకర్తలం కేసు విచారణలో అన్నారు

ఆస్తుల వినియోగము జరుగుతున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందినట్లు శ్రీ ధర్మకర్తలం తెలియజేశారు.

ఆకాశవాణి భాష

శ్రీ గోపాలరెడ్డి సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ఆకాశవాణివారి భాష సులభంగా అందరికీ అర్థమయ్యేదిగా ఉండాలని, వార్తలలో పాండిత్య ప్రదర్శనమూడా లేకుండా భాషలో చెప్పాలని రేడియో పరిచారకులు మంత్రి శ్రీ కెనెడీ గోపాల రెడ్డి నిన్న ఢిల్లీలో ఆకాశవాణి సలహా డైరెక్టర్ మహాసభకు ప్రకటన విడుదల చేశారు

శ్రీ పట్టంరాజు ఆరోగ్యం

గవర్నర్ ప్రభృతుల పరామర్శ

హైదరాబాదు, సెప్టెంబరు 26: ఉపాధ్యక్షులు, ఆర్థిక శ్రీ చిత్తరంజన్ దాస్ శ్రీ పట్టంరాజు ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంలో గవర్నర్ శ్రీ ఎం. చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. జాయ్, ఇతర కార్యదర్శులు పాల్గొన్నారు

శ్రీ పట్టంరాజు ఆరోగ్యం క్రమంగా కోలుకుంటున్నట్లు తేలుస్తోంది

కూటమిపై ఆయుధాలు

బ్రిటన్ విజ్ఞప్తి

లండన్, సెప్టెంబర్ 25 కూటమి యాదాపరాలకు కాదగల నిరసనలను పటిష్ట కూటమి చేరవేయవలసిన బ్రిటిష్ ప్రభుత్వం బ్రిటిష్ కాలాయుధములను కోరింది.

విశాఖపట్టణంలో రెండు రసాయనిక పరిశ్రమలు

12 కోట్ల పెట్టుబడితో విదేశకంపెనీలు ప్రయివేటు కంపెనీలు కలిసి స్థాపన

(వ్యా॥ యు॥ శేషు॥)

విశాఖపట్టణం, సెప్టెంబరు 26 విశాఖపట్టణం యూనియన్ కార్బైడ్ ప్రొడక్ట్స్ కంపెనీ, బ్రిటన్‌లోని డిస్టిలర్స్ కంపెనీ, బొంబాయిలోని త్రివేణి మిత్రులవారు కలిసి ప్రయివేటుసంస్థలో ఆరు కోట్ల రూపాయల పెట్టుబడితో రసాయనిక పరిశ్రమను విశాఖపట్టణంలో నెలకొల్పుతున్నారు. ఇందులోనూ విశాఖ పట్టణంలో, తొలుత ఇక్కడ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఇందులో ఆర్థికపరమైన సహాయం ఇవ్వడానికి

పశ్చిమ గోదావరి జిల్లాలో వరదలు

11 అడుగులకు కొల్లేరు పొంగు: అనేకగ్రామాలనుంచి ప్రజల వలస

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, సెప్టెంబరు 23 ఈ పర్యాయం కొల్లేటికి వచ్చిన వరద అపూర్వమని చెప్పవచ్చును గతి తమామ సంవత్సరాలలో వచ్చిన వరద కన్నా ఈ సంవత్సరం అత్యధికంగా కావడంవల్ల, కొల్లేటి గ్రామాల వారు వేలకొద్దిగ్రామాలు ఖాళీచేసి, మెరక ప్రాంతాలకు వలస వచ్చి వసిస్తారు

ఉదాహరణకు, ఆగడాల్లంక గ్రామంలో ఇనుకవచ్చిన వివరాలలో కూడా కాలువగట్టు మునుగనందున యిండ్లు మునిగినవారు, కాలువగట్టు మీద తాత్కాలికంగా ఏదో ఆచ్ఛాదన ఏర్పాటుచేసుకొని తిలదానము చేశారు ఈపాటి కాలువగట్టు కూడా మునిగి నందున ఆ అవకాశంలేక గ్రామంవదిలి వెళి పోయారు ఎంత వరదవచ్చినా గ్రామసమీపంలో మెరకగావున్న కొంత పొనుభూమిలో సైతా పంట దక్కుతూ ఉండేది ఈ సంవత్సరం గ్రామానికి సంబంధించిన మొత్తం 8 వేల ఎకరాలలో పంట సర్వనాశనమైపోయింది ఈ గ్రామం పరిధులో ఒక పెద్ద రైతు (శ్రీ కొండ తాళ్లూరి బాగారు) తన 80 ఎకరాలపొలానికి వరదరాకుండా నిలిపి ఉంచేందుకు రు 10 వేలు ఖర్చుచేసి పెద్ద పెద్ద అడుసులఎత్తు గట్టు వేశారు కాలేటిలో యిదివరలో 10 అడుగులకు మించి నీళ్లు రాలేదు కనుక వారలు వేశారు ఈపర్యాయం 11 అడుగులు రావడంవల్ల, అది చిరరకు మునిగి పోయింది కొల్లేటి ముంపువల్ల నందు గొలమ్రగ్రామంలోకూడా సుమారు 1500 ఎకరాలలో పంట నష్టమైపోయింది

అనేక పరిస్థితులు స్వయంగా మారేందుకు నిన్న కృష్ణమగోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అబ్బూరి భాస్కరరావు గారి మాటే కడకుమారి పలి వచ్చారు కొలుపు, కచ్చ సంవత్సరం రెండవ పంట పొగ్యం యిచ్చినప్పటికి, తమ తలిందండం దర్శిగ్రామ మునిచేసిన్నా, శ్రీ భాస్కరరావుగారు తప్పక సహాయం చేస్తామన్నారు

ఏగాశాక, ఏలూరు రెవిన్యూ డివిజనలు ఆర్డీవో శ్రీ వెంకటేశ్వరరావు, తహసీల్దారు శ్రీ ఏ మాధవరావు, శ్రీమతి వి. విమలాలక్ష్మి శ్రీ ఆర్ సత్యేశ్వరరావు, శ్రీ కూలే వెంకటనారాయణ, శ్రీ కొండ్రు సుబ్బారావు, ఆకస్మికాధికారులు కాసి కోటిలంక, మిణకలంక, ప్రతిగాళ్లంక, పెండ్లిగోడు, గుడివాకలంక, కొక్కిరాయిలంక, పైడిచింతపాడు, మల వరం చెట్టుపాడు, ఆగడాలంక పర్యటన చేసి, వారి బాధితులకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వాల్కాట్‌కు జామీను నిరాకరణ

ఢిల్లీలో అరెస్టు అయిన అమెరికా పౌరుడు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 ట్రాన్స్-అట్లాంటిక్ ఎయిర్ వేస్ అధ్యక్షుడు మాజీ నావికాదళ అధికారి అయిన వాల్కాట్ కు వచ్చే వారం రోజుల వరకు కోర్టు ఆదేశంలో ఉంచబడిన ఢిల్లీ చీఫ్ డిప్లమాటిక్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. కె. కక్కర్ నేడు ఉత్తరువులు జారీచేశారు

వాల్కాట్ అమెరికా పౌరుడు అనుమతి లేకుండా ఈ దేశానికి పెద్ద పరిమాణంలో కరెన్సీ నోట్లు తీసుకు వచ్చాడన్న ఆరోపణపై పోలీసులు ఈ 20 వ తేదీన అతణ్ణి అరెస్టు చేశారు

వాల్కాట్ స్వయంగా రు 50 వేలు కట్టి, మరో ఇద్దరు చేతి అంతి అంతి మొత్తాలకు హామీ ఇస్తే జామీను మీద విడుదల చేయవలసిందని శ్రీ కక్కర్ ఆదేశించారు

వాల్కాట్ తరఫు న్యాయవాది శ్రీ హెచ్ ఎల్ ఆనంద్ కోర్టు వారికి అందజేసిన లిఖితపూర్వక దరఖాస్తులో వాల్కాట్ విదేశీయుడు కాబట్టి అతడి తరఫున హామీలు ఇచ్చేవారు దొరకటం కష్టమనీ, భారతదేశంలో అతడికి రు 7 లక్షలు ఖరీదుచేసే రెండు విమానాలు ఉన్నవనీ వాటిని కోర్టువారికి తాకట్టు పెట్టడానికి అతడు సిద్ధంగా ఉన్నాడనీ పేర్కొన్నారు

మాజిస్ట్రేట్ ఈ దరఖాస్తును తోసిపుచ్చుతూ, వకాల్తాను అనుసరించి హామీదారులు కావాలి కాని విమానాలు అక్కరలేదని తెల్పారు

కోవూరు సమితి అధ్యక్షులు

నెల్లూరు, సెప్టెంబరు 26 — కోవూరు పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ కోదూరు శ్రీనివాసులురెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ కోటంరెడ్డి రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఆర్ డి ఓ శ్రీ వి పిచ్చయ్యచౌదరి నిర్వహించిన ఈ ఎన్నికకు సమావేశంలో 28 మంది సభ్యులు హాజరైనారు అధ్యక్షులపేరును శ్రీ సుబ్బరామిరెడ్డి ప్రతిపాదించగా శ్రీ జి రాధాకృష్ణారెడ్డి బలపరచారు (స్వ వి)

పత్రికలకు న్యూస్‌ప్రింట్

కోతలో కొంత తగ్గింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 100, 1000 టన్నులమధ్య న్యూస్ ప్రింటు వాడకంచేసే పత్రికలకు లోగడ విధించిన 5% కోత 2½% కు, 1000 టన్నులకు పైగా వాడకంచేసే పత్రికలకు కోత 7½% కు తగ్గించినట్లు దిగుమతి వ్యాపారకంట్రోల్ కార్యాలయం ఇవాళ ప్రకటించింది

ఇదివరకు జనవరినుండి డిసెంబరు వరకూ ఉన్న పర్మిట్ లేదా లైసెన్సు లెక్కకట్టి, ఆయాపత్రికలకు ఎంత న్యూస్ ప్రింట్ ఇవ్వవలసి అర్హతి ఉన్నదీ నిర్ణయించారు ఇప్పుడు జనవరి మార్చి, ఆర్థికసంవత్సరం (అంటే ఏప్రిల్ నుండి వచ్చే మార్చి 31 వరకు) లోని పర్మిట్ లేదా లైసెన్సుప్రకారం న్యూస్ ప్రింట్ ఇవ్వతగిన పరిమితి నిర్ణయించనున్నట్లు ఈ కొత్త ఉత్తర్వులో పేర్కొన్నారు

కొత్తపత్రికలకుకూడా కొంత సడలింపు కల్పించారు, అని రోజు 8 57 పుటలచొప్పున 10 వేల కాపీల వరకూ ప్రచురించదలచు పత్రికలలో అంతకు తక్కువపుటలు ప్రచురిస్తున్న పత్రికలకు కూడా ఈ సడలింపు వర్తిస్తుంది

గవర్నర్ శ్రీ నగేశ్

హైదరాబాదు, సెప్టెంబరు 24 ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ వి నగేశ్ అక్టోబరు 22, 24 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న గవర్నర్ల సమావేశానికి హాజరవుతారు

పంజాబ్ కొత్త గవర్నర్:

తానుపిళ్లై నియామకంపై రాష్ట్రపతి భవనం పకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 పంజాబ్ గవర్నర్‌గా శ్రీ ఎన్ వి గాడ్గిల్‌స్థానే కేరళ ప్రజా సోషలిస్టు ముఖ్యమంత్రి శ్రీ పట్టం థానుపిళ్లైను నియమించినట్లు నేడిక్కడ రాష్ట్రపతి భవనంనుంచి అధికార ప్రకటన వెలువడింది

కేరళ మిశ్రమ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి కాంగ్రెస్ నాయకుడు అయిన శ్రీ ఆర్ శంకర్ కేరళ ముఖ్యమంత్రిపదవి వహించనున్నారు ఆయన అధికార ప్రమాణ స్వీకారం చేస్తారు

శ్రీ థానుపిళ్లై కొచిన్‌రాష్ట్ర త్రివేంద్రం పాపనంథిట్ట మాజీ రాష్ట్రాలలో ముంచి పనిచేసిన సుధ్యాన్నం విలేకరులు కలుసుకోగా పంజాబ్ గవర్నర్‌గా తాను నియమితుడైనమాట నిజమేనని శ్రీ థానుపిళ్ళై అన్నారు పి.ఎస్.పి వర్గాలు ఈమధ్యనే పరిణామంపై ఎట్టి వ్యాఖ్యలు చెయ్యలేదు. వారి రాష్ట్ర అధిష్ఠాన వర్గం బుధవారం పాయంకాలం సమావేశమై తాజా పరిణామాలను సింహావలోకనం చేస్తారు ఎడుగురు సభ్యులకల ఈ సంఘంలో శ్రీ పట్టంథానుపిళ్ళై కలసి సమావేశంలో అయనకూడా పాల్గొంటారు

మెహతా, నంబూద్రిపాద్‌ల విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 కేరళ పి ఎస్ పి ముఖ్యమంత్రి శ్రీ థానుపిళ్ళై పంజాబ్ గవర్నరు పదవి స్వీకరించేందుకు అంగీకరించినటు చేర్కొంటూ ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా క్రింది ప్రకటన చేశారు

"మా యిద్దరి మధ్య వున్న పైత్రీ సంబంధాల దృష్ట్యా కేమ్, రాష్ట్రంలో ఆయన వహించి వున్న ముఖ్యపదవి దృష్ట్యా కేమ్ మాకు ముందుగా సమాచారం తెల్పి వుండవలసిందని, లేదా శ్రీ థానుపిళ్ళై మాతో సంప్రదించి వుండవలసిందని నేను అనుకొంటున్నాను

"భారత ప్రభుత్వం పోరి ఉద్దేశాలేమిటో మాకింకా అంతు పట్టలేదు

గతంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దేశీయాంగ మంత్రిగా కాంగ్రెస్ కాంగ్రెసు నాయకునిగా కేరళ ప్రభుత్వంలో పి ఎస్ పి వ్యవహారాలను గురించి మాతో సంప్రదిస్తూ వుండేవారు కొలదికాలంలోనే అట్టిది జరగడం లేదు

ఢిల్లీలోని మా పార్టీ సభ్యులెవ్వరితోను సంప్రదిస్తున్నట్లు కూడ కనబడ్డాడు

"ఈ పరిస్థితులలో, రాగల పరిణామాలకు సంబంధించి, ఆ నిమ్నటనే కార్యవిధానం నిర్ణయించవలసి వుంటుంది"

కేరళ కమ్యూనిస్టు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ ఎమ్ ఎస్ నంబూద్రిపాద్ పి టి ఐ విలేకరితో మాట్లాడుతూ "కేరళ రాష్ట్ర మంత్రి చేసిన ఏర్పాట్లు మిశ్రమ మంత్రివర్గంలో 'భాయీ! ఆయన ప్రజాసోషలిస్టు పార్టీతో కయ్యాలను కడతేర్చ పనికి రాకపోవు కాని కేరళ రాజకీయాలలోని ఎడమపైపు కమ్యూనిస్టులతో లేగిం చేందుకు ఎదిగేందుకూ కలసిరాని నిమర్శించారు

రాష్ట్ర సమస్యలను, పార్టీలోని కలతలను కాంగ్రెసు తీర్చలేక పోవడం జరిగితే తప్ప ఇరవై మంత్రులు తిరిగి అధికార ప్రమాణస్వీకారం చెయ్యవలసి వస్తుందని శ్రీ శంకర్ త్రివేండ్రంలో విన్న తెలియజేశారు గవర్నరు పి వి గిరితో రెండు గంటలసేపు సంభాషించిన మీదట విలేకరులతో ముచ్చటిస్తూ ప్రస్తుతం మంత్రివర్గంలో ఎట్టిమార్పులు తలపెట్టలేదన్నారు

శ్రీ థానుపిళ్లై రాజీనామాతో కేరళ మంత్రివర్గంలో శ్రీ శంకర్‌తో పాటు ఎడుగురు కాంగ్రెస్ సభ్యులు, ఇద్దరు పి.ఎస్.పి సభ్యులుండగలరు

56 సంవత్సరాల వయసుకల శ్రీ శంకర్ ఎళవలుకుడు

శ్రీ థానుపిళ్లై నియామకం త్రివేంద్రం పాపనంథిట్ట మాజీ రాష్ట్రాలలో ముంచి పనిచేసిన సుధ్యాన్నం విలేకరులు కలుసుకోగా పంజాబ్ గవర్నర్‌గా తాను నియమితుడైనమాట నిజమేనని శ్రీ థానుపిళ్ళై అన్నారు పి.ఎస్.పి వర్గాలు ఈమధ్యనే పరిణామంపై ఎట్టి వ్యాఖ్యలు చెయ్యలేదు. వారి రాష్ట్ర అధిష్ఠాన వర్గం బుధవారం పాయంకాలం సమావేశమై తాజా పరిణామాలను సింహావలోకనం చేస్తారు ఎడుగురు సభ్యులకల ఈ సంఘంలో శ్రీ పట్టంథానుపిళ్ళై కలసి సమావేశంలో అయనకూడా పాల్గొంటారు

కేరళ భవిష్యత్తు ఢిల్లీలో ఊహాగానం

కేరళ మిశ్రమమంత్రివర్గంలో ఏర్పడిన విభేదాలు ఇంతవరకు సమసిపోవడం గువ 30 నెలలుగావున్న మిశ్రమప్రభుత్వానికి మంగళంపాడగలదని పూర్తిగా కాంగ్రెస్ సభ్యులతో ప్రభుత్వం ఏర్పాటుచేసే పరిస్థితి గానవస్తుందని కొందరు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కేరళలో మారిన మంత్రివర్గ నిర్మాణం కాంగ్రెసు తీర్చలేక పోవడం

కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో కలరా

448 మంది మరణం. తెలంగాణాలో మెదక్, మహబూబ్ నగర్ జిలాలలో వ్యాప్తి

హైదరాబాదు, సెప్టెం 26 కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో గడచిన 2 నెలల లోను 448 మంది కలరా బాధ్యం సోకి హతులైనారు ఇందులో 219 మంది ఒక్క కడపజిల్లాలోనే చనిపోయారు

ఈ జిల్లాలకు పరిహద్దులుగా వున్న మైసూరు రాష్ట్రంలోని రాయదూరు, బళ్లారిజిలాలలో ఈ వ్యాధి ప్రబలంగావుండి, అక్కడనుంచి ఈ మూడు జిలాలకు అది వ్యాపించినట్లు ఆరోగ్య శాఖ డైరెక్టరు డా॥ సులాం అహ్మద్ సెలియజేస్తున్నారు

తెలంగాణాలో మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఈ వ్యాధి వ్యాపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి ఇంతవరకు ఆ జిల్లాలో 26 మందికి ఇది సోకినట్లు, అందులో 6 గురు చనిపోయినట్లు తెలుస్తున్నది

మెదక్ జిల్లానుంచి వస్తున్న వార్తలనుబట్టి అక్కడకూడా ఈ వ్యాధి వ్యాప్తిలోకి వస్తున్నట్లు తెలుస్తున్నది ఇంతవరకు దీనివల్ల 6 గురు ఈ జిల్లాలో చనిపోయారు

హైద్రాబాదు నగరంలో కూడా కలరా వున్నట్లు, ఇంతవరకు కలరికి తగిలినట్లు, అందులో ఒకరు చనిపోయినట్లు తెలియవస్తున్నది

జూలై 24 నుంచి సెప్టెంబరు 22 దాకా అనంతపురం జిల్లాలో 109 మంది కలరా పోకింది ఇందులో 41 మంది చనిపోయినారు ఒక్క గుంతకల్లులో నే 13 మంది చనిపోయారు.

ఇంగులో కొంతమంది బళ్లారినుంచి వచ్చినవారున్నారు

కర్నూలుజిల్లాలో 28 గ్రామాలలో ఈ వ్యాధి వ్యాపించింది 439 మందికి తగిలింది సంఖ్యాలలో 14 మంది చనిపోయారు కర్నూలు జిల్లాలో దాదాపు అన్నితాలూకాలలోనూ ఈ వ్యాధి ఎదోఒకంగా పుట్టుస్తున్నది కాని కర్నూలు పట్టణం చుట్టుపట్టుమాత్రం తీవ్రంగావుంది

ఆగస్టు 11 మొదలు సెప్టెంబరు 22 దాకా కడపజిల్లాలో వ్యాధి 488 మందికి పోకింది 214 మంది చనిపోయారు కడప పట్టణంలో 19 మందికి తగిలగా వారిలో 5 గురు చనిపోయారు

ఈ వ్యాధిని అరికట్టడానికి జిల్లా ఆరోగ్యాధికారులు అన్నిచర్యలు తీసుకుంటున్నారు ఇది తూర్పు జిల్లాలో ఎదో కొనుగు పటుగా వ్యాపించిందేగాని, తీవ్రంగా ప్రబలడం లేదు మైసూరు రాష్ట్రంలోని జిల్లాలనుంచేగాక, పరిసరాల్లో కి కొనుగులో దేవు తున్న కళ్లలంనుంచి కూడా ఈ వ్యాధి వ్యాపిస్తున్నదని అధికారులు పేర్కొంటున్నారు

కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఇంతవరకు 7 8 లక్షలమందికి టీకాలు వేశారు

కల్తీ తేయాకు అమ్మకం నేరం

రాజధాని వర్తకులకి శిక్ష, జరిమానా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 28 కల్తీ తేయాకును (అల్బాటీ పొట్లాలు) సిద్ధపరచి పరకగా అమ్మినందుకు గాను మన్సూర్ మెరిఫ్ అనే భోలక్ పూర్ (మహీదాబాద్) కిరాణా వ్యాపారస్థునికి హైదరాబాద్ సిటీ (మెట్రో పాలిటన్) మేజిస్ట్రేటు శ్రీ రామ్ బాబు యాదవ్ రెడ్డి, రు 500 జరిమానా, మూడు మాసాల కఠినశిక్ష విధించారు.

మునిసిపల్ కార్పొరేషన్ శాఖకు మూడవ వర్కిల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ విఠల్ దాస్ నిందితునిపై నేరారోపణ చేశారు వ్యాయవాది శ్రీ వి. రంగారావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు

ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 25 ప్రధాని నెహ్రూ అక్టోబరు 1 వ తేదీన భారతదేశపు కొంటారని విదేశీ వ్యవహారాలమంత్రి త్వికాశ ప్రతినిధి తెలియజేస్తున్నారు.

సుపేది పి ఎస్ పి తో వచ్చిన కయ్యాలకంటే కలిసివచ్చినదని కూడా ఆఖిల భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి సుందరయ్య అభిప్రాయపడ్డారు"

పి. ఎస్. పి ప్రధాన కార్యదర్శి అభిప్రాయం

పూణా, సెప్టెంబరు 25 కేరళ ముఖ్యమంత్రి పట్టం థాను పిళ్ళై అధికార బాధ్యతలు వహించి, పదవీ వ్యామోహం పట్టి తనకు "పాపభూతి" కలదని ప్రజాసోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ జి గోరే నేడిక్కడ వ్యాఖ్యానించారు

శ్రీ థానుపిళ్ళై పి ఎస్ పి కి కాకతగిన అభ్యర్థనకు కారకుడైన కేరళ ప్రజలకు కూడా ద్రోహం చేశారని సుందరయ్య అభిప్రాయపడ్డారు

శుద్ధ ఆయుర్వేద కళాశాల పార్యక్రమం

ప్రభుత్వ వైఖరి

హైదరాబాదు, సెప్టెంబరు 26: శుద్ధ ఆయుర్వేద కళాశాల పాఠ్యక్రమం మూర్చాలన్నా, విధానము మూర్చాలన్నా మంత్రివర్గం నిర్ణయించవలసి ఉంటుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు

శుద్ధ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు ఈ పాలనుగుంచి నిరసిస్తతం ధ్రువపరుతామని చేసిన ప్రకటన గూర్చి అడుగగా ప్రభుత్వ ప్రతినిధి ఇలా చెప్పారు, "శుద్ధ ఆయుర్వేద కళాశాలను ఉస్మానియా విశ్వకళాపరిషత్తుకు అనుబంధం చెయ్యమని విద్యార్థులు అడుగుతున్నదానికి విశ్వకళా పరిషత్తువారు అంగీకరించలేదు వారు కోరే హైచ్చు కళాశాల వ్యవహారం అరికట్టవలసి సంబంధించి ఉన్నది ఇక పాశ్చాత్య, పాచ్య వైద్యులను మిళితముచేసి బోధించాలనేదానికి ప్రభుత్వము వ్యతిరేకము ఏ ప్రమాణాల పంథాన్ని అయిమించినా సంకీర్ణ విద్యాబోధనకు వ్యతిరేకంగానే తీర్పు ఇచ్చింది ఎటువంటివారిని ఈ శుద్ధ ఆయుర్వేద కళాశాలలో చేర్చుతారో వారికి ఎటువంటి విద్యాబోధన చెయ్యాలి అనేదానిలో ప్రవీణులలోనే భిన్నాభిప్రాయాలు ఉన్నవి ఇక పాశ్చాత్య వైద్యులో చికిత్సచేసే వారిని ఆయుర్వేదవిద్య ఎల్లా ఉండాలి చెప్పడానికి ప్రవీణుల సంఘంలో ఎందుకు వియమించారు అనే ప్రశ్న ప్రభుత్వాన్ని అడుగవలసి ఉంటుంది ఆయుర్వేద విద్యకు సంబంధించి, పాశ్చాత్య వైద్యులు పరిపాలనా వ్యవహారాలు చూడరాదు అనే విషయం ఆయుర్వేదవైద్యుల మనస్సులలో బాగా నాటిపోయింది ఆంధ్ర ఆయుర్వేద బోర్డు అధ్యక్షుల మరణంవల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడమూ, శీఘ్రగతిన పరిష్కారం కావలసి వుంటుంది అనే విషయం ప్రభుత్వ వ్యాయశాఖ పరిశీలనలో ఉన్నది ఆంధ్ర తెలంగాణా ప్రాంత సంఘాలను విలీనము చెయ్యాలంటే అందు మిత్రం కాకపోవడం చేయవలసి ఉంటుంది"

విద్యార్థుల ప్రకటన

తమ కష్ట నష్టాలను తీసివేసి 30 వ తేదీలోగా పరిష్కరించక పోయినట్లయితే నిరశనవ్రతానికి పూనుకొనవలసి వస్తుందని శుద్ధ ఆయుర్వేదకళాశాల విద్యార్థులు తెలియచేశారు

కళాశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయటం, పట్టభద్రులు పోటా, పాఠ్యక్రమం మొదలైన సమస్యలు చాలాకాలంగా ఆపరిష్కృతంగా ఉన్నాయని వీరు తెలియజేశారు

తమ తప్పు ఏమీ లేకపోయినా ఎటూ కాకుండా చెడిపోయిన విద్యార్థులను ఇంటిగ్రేటెడ్ కోర్సులో చేర్చుతామనీ, ప్రయోజనకరమైన చర్యలేమీ తీసుకొనకపోతే వారి భవిష్యత్తు దెబ్బతింటుందనీ కూడా వీరు విన్నవించారు

ఆకాశవాణి హిందీవార్తలకు సలహాసంఘం ఏర్పాటు

శ్రీ ప్రకాశ అధ్యక్షులుగా నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ఆకాశవాణి ప్రసారంచేసే హిందీ వార్తల సందర్భంలో 'మాదాలూ, సలహాలూ' ఇవ్వడానికుగాను ప్రభుత్వం, మహారాష్ట్ర మాజీ గవర్నరు శ్రీ ప్రకాశ అధ్యక్షతను ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది

శ్రీ సుమిత్రానందన్ పంత్ (అలహాబాద్), శ్రీ హరిబాబు ఉపాధ్యాయ (జయపూర్), డాక్టర్ హెచ్ ఆర్ బల్సన్, శ్రీ భవానీప్రసాద్ మిశ్రా (ఢిల్లీ) ఆకాశవాణి వార్తావిభాగం డైరెక్టరు ఈ సంఘంలో సభ్యులు చివరివారు సంఘానికి కన్వీనరుగా వుంటారు

హిందీ వార్తలకు వాడే భాషను సులభంచేసే విషయమై పరిశీలించేందుకు నియమించిన ఈ సంఘం సభ్యులను సంఘం నిపుణులను పరించి ప్రభుత్వం చేసిన నిర్ణయాలలో ఇది ఒకటి ఆ పార్టీ మెంటు సభ్యుల సంఘానికి సమాచార రేడియో శాఖల మంత్రి శ్రీ కేశవాడి గోపాలరెడ్డి అధ్యక్షుడు ఆ సంఘం నివేదిక ఈ నెల 1-వ తేదీన ప్రభుత్వానికి సమర్పింపబడింది అందులో చేయబడిన సూచనలను ప్రభుత్వం హరించిందని ఇవ్వాళే సమాచార శాఖ జారీచేసిన ప్రకటనలో పేర్కొనబడింది అని పత్రికలకు కూడా నేడు ప్రకటించారు

కొన్ని సమూహాలనూ, పదకోశాలనూ, పదాలనూ ప్రవేశపెట్టేటప్పుడు అని హిందీ భాషా స్వయాప స్వభావాలకు అనుగుణంగా వుండేటట్లు చూడటం ముఖ్యమనీ, వార్తాప్రసారాలకు సాధారణంగా వుపయోగించే హిందీ సులభం చేయటానికి ఆకాశవాణి తీసుకొనే ఏ చర్యకైనా పరిశీలించేందుకు ఈ సంఘం సిద్ధంగా వున్నప్పటికీ, ఆ సులభం చేయడం కృతకంగా జరగరాదని అభిప్రాయపడుతున్నదనీ ఈ నివేదికలో వుంది

హిందీ వార్తా ప్రసారాలకు ఒక సలహాదారును నియమించాలని ఆసంఘం చేసిన సూచనను ప్రభుత్వం అంగీకరించింది.

పోతే మొత్తంమీద ఆకాశవాణి వార్తాప్రసారాలు అర్థం అవుతూ, బాగా వుంటున్నాయా, లేదా వాటిని ఇంకా మెరుగుపర్చటం ఎట్లాగు అనే విషయంలో ఆకాశవాణి వివిధ కేంద్రాలకు కార్యక్రమ సలహా సంఘాల అభిప్రాయాలను ఆకాశవాణి తెలుసుకొంటుంది అన్ని భాషల ప్రతినిధులతో అఖిల భారత సంఘాన్ని నియమించే విషయం అఖిల భాషలూ తెలిసిన తర్వాత ఆలోచించబడుతుంది

హైదరాబాదు, సెప్టెంబరు 24 ఆదిలాబాదు పట్టణానికి రెండువైపుల దూరంలో కంపూర్ సమీపాన్నల ఒక ఏరాను బాటటానికి ప్రయత్నించిన రైతు ఒకరు మునిగిపోయాడని వేడు ఇక్కడకు వార్త అందింది

అణ్వాస్త్ర సమస్యపై కెనెడీవద్దకు రాజాజీ ప్రభృతుల రాయబారం

విమానాశ్రయంలో ఘనమైన వీడ్కోలు

బొంబాయి, సెప్టెంబరు 26:

అణ్వాస్త్ర పాటవపరీక్షలు జరిపించవద్దనీ అణ్వాయుధాలను నిలవచేయవద్దనీ అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీని అర్థించేందుకు గాంధీ శాంతిసంస్థ ప్రతినిధివర్గం ఒకటి శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి నాయకత్వాన రాత్రి ఇక్కడనుంచి వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళింది ప్రతినిధివర్గంలోని మిగతావారు - శ్రీ ఆర్ ఆర్ దివాకర్, శ్రీ వి శివరావు

శాంతాక్రజ్ విమానాశ్రయంలో పిరికి శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ప్రభృతులు పలువురు వీడ్కోలుచెప్పారు శ్రీ రాజగోపాలాచారి స్వంత బ్యాయ్యుడు డాక్టరు సి సత్యనారాయణకూడా ఈ ప్రతినిధివర్గంవెంట వెళ్లారు వీరు నేడు లండన్‌కు చేరి ఒకరోజాటు అక్కడ వుంటారు 28-వ తేదీ మధ్యాహ్నం వాషింగ్టన్ చేరతారు

లండన్లో మన హైకమీషనరు ఎం సి చాగ్లాకూ, వాషింగ్టన్‌లో మన రాయబారి బి కె నెహ్రూకూ, పనిలోలో మన శాశ్వత ప్రతినిధి యు ఎన్ చక్రవర్తికీ, ఆయా చోట్ల ఈ ప్రతినిధి వర్గానికి పలువిధ సహాయం చేయవలసిందిగా భారతప్రభుత్వం తెలియజేసినట్లు తెలిసింది

84 ఏండ్ల వృద్ధుడైన శ్రీ రాజగోపాలాచారి రాత్రి మద్రాసునుంచి ఇక్కడికివచ్చారు శ్రీ దివాకర్, శ్రీ శివరావు ఆయనను విమానాశ్రయంలో కలుసుకొన్నారు

బయల్దేరబోయేముందు శ్రీ రాజగోపాలాచారి పత్రికల ప్రతినిధులతో ఇటూ అన్నారు అపవన్ముఖం వున్నచోట సమ్మకాన్నీ, కర్తృత్వం వున్నచోట స్నేహాన్నీ ఏర్పరచటానికి ఏమైనా చేయగలగాలంటే ఒకసాధారణవ్యక్తిగా నాకున్నదానికంటే ఎక్కువ శక్తి నాకు వుండవలసివస్తోంది సమితీ, జనీవా (సమావేశాలు) ఇంతవరకూ పాధించలేకపోయినదానిని నేను సాధించగలనని మన ప్రతినిధులూ భావిస్తున్నారు అనగా కాని మనమందరం కూడా మన విధి అనుకొన్న పనిని చేసి తీరాలి

అణ్వాయుధాలులేని దేశాల వాస్తవ్యులలో గణ్యతిపొందిన ప్రతివారూ, ఈనాడు జరుగుతున్న విషప్రయోగానికి నిరసన తెలపటం కనీస విధి అని ఎంతో అనిపించినదనీ ఇవ్వాళ్ల ఈ ప్రయత్నం చేయటం, పట్టభద్రులు పోటా, పాఠ్యక్రమం మొదలైన సమస్యలు చాలాకాలంగా ఆపరిష్కృతంగా ఉన్నాయని వీరు తెలియజేశారు

అమెరికా అధ్యక్షుడు మమ్మల్ని కలుసుకొనేందుకు అంగీకరించినందుకు నేను కృతజ్ఞుణ్ణి కాని వారిద్దరూ అంటే శ్రీ కెనెడీ, శ్రీ కృష్ణమేనన్ కూడా వారి అధ్యక్షతను ఆలించితే బాగుంటుందనే నా ఆశ అని నేను చెప్పక తప్పటంలేదు

ఆకాశవాణికి ఒక సందేశమైన సందేశం ఇస్తూ శ్రీ రాజగోపాలాచారి ఇట్లా అన్నారు నేనొక సమైన పాపాన కొన్నాను అని అనిపిస్తోంది ఇదంతా జ్ఞాపకమోదా అలోచిస్తే నాకు ధైర్యం కలుగుతోంది కాని నా కేమాత్రం సరించి ఆలోచించుకొన్నప్పుడల్లా ఆశ్చర్యం కలుగుతోంది

శ్రీ రాజగోపాలాచారి బొంబాయికి బయలుదేరేముందు మద్రాస్ విమానాశ్రయంలో పత్రికాప్రతినిధులతో ఇట్లా అన్నారు నేను అమెరికా వెడుతున్నది మహార్బుదులకు కోరటానికికాదు భగవంతుడు ప్రసాదించిన వాతావరణాన్ని అణుధూళివల్ల విషపంకితం కాకుండా కాపాడుకొనే మార్గమూ మార్గానికి పున్న దని చాటటానికి పోరాడుకొంటున్న రెండు దేశాల ప్రజలమధ్య స్నేహాన్ని పెంపొందించి కలిగించే శక్తి నాకులేగు కాని



జ్వరం
పూర్తిగా విముక్తి పొందండి
'ఆస్ప్రో'
తీసుకొనండి
నొప్పులు బాధలు, తలనొప్పి, వంటినలుపు,
బహిష్టునొప్పులు, జలుబు, ఫ్లూ, జ్వరం, గొంతునొప్పి,
మొదలైన వాటినుంచి పూర్తిగా నివారణ పొందండి
తిరిగి నిజముగా స్వస్థత పొందండి
బోలానవారి తయారి

సభాపతి నిర్ణయం పైన అధిక్షేపణ

సభా ధిక్కారమేనని మైసూర్ శాసనసభలో రూలింగు

బెంగుళూరు, సెప్టెంబరు 26 సభాపతి విరయాలకు ఆక్షేపణ తెలపటం సభను ధిక్కరించటమేనని మైసూరు శాసనసభ సభాపతి బి బి భాలిగ పేర నిర్ణయించారు సభాపతి అధ్యక్షుల విధి అధికారిచేయటమేనని, సభా గౌరవాన్ని కాపాడాలంటే ఆయన నిర్ణయాలను పాటించాలని వారు అన్నారు

ఒక సభ్యుడు ధ్యేయ అంతకు ముందు సభాపతి చేసిన ఒక నిర్ణయాన్ని 'ఆ నేపథ్యంలో పుట్టుకొచ్చాను,' అని బహిరంగ అభిప్రాయం మందలించి అభిప్రాయం వెల్లడించారు

ఈ సంఘటన జరగటానికి ముందు సభాపతి, కోలార్ బంగారు గనులలో 'విషం కలిపిన దొంగబాలా కాగితంగు' పల్ల పంపిణీచేసినట్లు ఆరోపించబడిన 62 మంది మృతిపై ప్రతిపక్షాలపక్షం బాయిదాతీర్మానాల ప్రతిపాదనకు అనుమతి నిరాకరించారు ఈ విషయం పంటకే పర్యవసించి బలమైంది 'అవమానమైనది' కాదని తను నిర్ణయానికి కారణం చెప్పారు

సర్వే, సెటిల్‌మెంట్లు లోపాల సవరణ

శ్రీకాకుళం, విశాఖపట్టణం, చిత్తూరు జిల్లాలలో పత్యేకమైన ఏర్పాట్లు

(స్వకీయ విలేకరి)

విశాఖపట్నం, సెప్టెంబరు 21 జిల్లాలో ప్రాంతాలు హెచ్చుగా వున్న శ్రీకాకుళం, విశాఖపట్నం చిత్తూరు వంటి జిల్లాలలో సర్వే, సెటిల్‌మెంట్ ఆపరేషన్లలో జరిగిన లోపాల సవరణకు గాను అంగుకు అధికారులకు జరిగినప్పటికీ, తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం కోరుతున్నదని రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇక్కడి జరిగిన శాసన సభ్యుల, హోల్ సెటిల్‌మెంట్ సభ్యుల పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశంలో చెప్పారు

సెటిల్‌మెంట్ డెప్యూటీ కలెక్టర్ శ్రీ ఎన్ దిత్యం సెటిల్‌మెంట్ అధికారులు శ్రీ వి వెంకటేశ్వరరావు కూడా మంత్రి వెంటవెళ్ళారు రెవిన్యూ మంత్రి తన పర్యటనలో అనకాపల్లి, నరసపట్నం ప్రాంతాలను సందర్శించి, పెక్కు రైతులను విన్నారు

రైతులనుంచివచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి తగిన ఏర్పాట్లు రూపొందించబడినవి, అందుకుగాను ఇప్పటికే కొన్ని ప్రతిపాదనలు కూడా, ఈ ఏర్పాట్లలో రెవిన్యూ-సెటిల్‌మెంటు అధికారులు కూడా వుంటారని చెప్పారు అయితే ఈ అధికారులకు తగిన విధానాలను, జరిగిన తప్పులకు సంబంధించిన పరిహారాన్ని ఇచ్చి పరిహరించవలసిన బాధ్యత రైతులమీద వున్నదన్నారు ఈవిధంగా రైతులకు కలిగినట్టి అన్యాయాన్ని పత్రికావిలేఖనం చేసుకొని, తిరిగి ఆర్జీగులకు అవకాశం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు

జిల్లా కలెక్టర్లు ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో రెవిన్యూశాఖ కార్యదర్శి శ్రీ కోవిందరావు పుట్టాడతూ విశాఖపట్నంజిల్లాలో దుర్భిక్షం ఇంకా వున్నందున, రాష్ట్రానికి కేంద్రం ఇచ్చే 10 కోట్ల రూపాయలలోను కోటి రూపాయలు విశాఖపట్నం జిల్లాకు కేటాయించాలని కోరారు

అనకాపల్లిలో

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూశాఖామంత్రి నూకలరామచంద్రారెడ్డిగారు అనకాపల్లి రెవిన్యూడివిజన్ ఆఫీసులో రెవిన్యూ శాఖ, సెటిల్‌మెంటు శాఖ ఆఫీసర్లతోను, రైతులు, ప్రజా ప్రతినిధులతోను సమావేశం జరిపారు తిరువాడ పురపాలక సంఘం వారి సమావేశం స్వీకరించారు

ప్రజా ప్రతినిధుల సమావేశంలో సెటిల్‌మెంటు సర్వేలలో అవకతవకలు ఇరిగేషను మరమ్మత్తుల చిరకాల ఉపేక్ష, పింఛన్ మంజూరు మొదలైన విషయములన్ని విపులంగా చర్చించారు చాలామంది పిటిషనులు ఇచ్చారు

కాసనసభ్యులు గోవిందరావుగారు పై విషయాలన్ని వివరించి ఎన్నో ఉదాహరణలు ఇవ్వడమేగాకుండా, శిస్తు వసూలులో జరిగే అసందర్భ విధానాలను క్రొత్త పన్నులకన్న పెచ్చే ఇబ్బందులను వివరించారు సర్వే సెటిల్‌మెంటులో జారంలోకన్ని పంట భూములగాను, కొలతల, పొర్వలను పంటభూములగాను ఎలా పొరపాటుచేయబడినవో ఉదాహరణలు ఇచ్చారు. ఒకరి భూమి మరొకరికి చేరుట, విస్తీర్ణములో విపరీతమైన తేడాలు ఎలా పొరపాటు చేయబడినవో వివరించారు ఇలాంటి కేసులు లక్షలున్నాయని, సర్వే సెటిల్‌మెంటు దెబ్బదిండుగగాను అవకతవకలు రికార్డులుగాను, రైతులకు ఇబ్బంది కలిగించేదిగాను యున్నాయని అందుచేత వీటిని పరిశీలించి సరిదిద్దుటకు మరో సర్వే సెటిల్‌మెంటు బాగా అనధికం కలిగించేదిగా వేసి నిర్వహించాలని కోరారు ఇరిగేషను మరమ్మత్తులు జమీందారీ వ్యాధీనం అయిన తర్వాత ఇప్పటివరకు జరగలేదని అంగుచే పంటలు పోయి కరవుకాటకాలు ఏర్పడుచున్నాయని అన్నారు తరువాత, పూర్ సెటిల్‌మెంటు పర్యుడు శ్రీ మిస్పులమాగ్యాపారాయణతో పాలకొల్లు కాసప ధ్యుడు ఇలపకుర్తి పర్యాన్నారాయణ జిల్లాపరిషత్ అధ్యక్షులు తిరిగేటు తాత్కారావు వ్యవసాయదారుల సంఘ వారు యకులు కొణతాల రామయ్యగారు కూడా, వారి వారి ప్రాంతాలలో సర్వే సెటిల్‌మెంటులోని అవకతవకలు వివరించారు

తిరువాడి మున్సిపాలిటీ వారి సభ్యత్వ పత్రములో అనకాపల్లి మునసబు కోర్టుయొక్క అవసరాన్ని, సర్వే సెటిల్‌మెంటులోని అవకతవకల్ని, ఇరిగేషను మరమ్మత్తు అలక్ష్యాన్ని, అనకాపల్లి పట్టణపుర గ్రాండు ట్రంకురోడ్డు నిర్మాణానికిన్ని మరికొన్ని పథకాలకన్ని ప్రభుత్వం అవులు మంజూరుచేసి పట్టణ వారి శుద్ధ్యానికి సహాయపడాలని కోరారు

మంత్రి సమాధానం చెబుతూ, తన శాఖకు సంబంధించినంతవరకు సహాయం చేయుటకు ప్రయత్నిస్తానన్నీ, ఇతర శాఖల మంత్రులకు విజ్ఞప్తులు చేస్తానని అభయం పొందుటకు మ్యూనిసిపాలిటి ప్రయత్నం చేసుకోవాలన్నీ, పట్టణాలే గాకుండా పల్లెలు కూడా అభివృద్ధి చెందవలసి యున్నదని అన్ని ఒకవారి పూగడం డబ్బు కొరతివల్ల సాధ్యం కాకపోవటంలేదని అన్నారు (స్వ వి)

టెలిఫోన్‌ద్వారా వార్తలకు క్రొత్త పద్ధతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: పత్రికలకు టెలిఫోన్ ద్వారా వార్తలు పంపే విధానాన్ని అక్టోబరు 1 నుంచి పవేశపెడ్తున్నారు దీని ననుసరించి ఒక ప్రత్యేకమయిన అధికార పథాన్ని ముందుగా కాల్ ఆఫీసు అపెండెంటుకు చూపితేనే ఛార్జీలలో ముదరా ఇస్తారు ఈ పథం మూడు రూపాయల ఖరీదు వుంటుంది మూడేళ్లపాటు చెల్లుతుంది చందాదారుని మకాంనుంచి ఇలా వార్త పంపే పద్ధతిలో మార్పేమీ లేదు

కనీస వేతనాల చట్టం

న్యూఢిల్లీ, సెప్టెం 26 కనీస వేతనాల చట్టాన్ని మరింత గట్టిగా అమలు జరిపేందుకు, విస్తృతపరచేందుకు, తీసుకోదలచు చర్యలు గురించి చర్చించేందుకు కేంద్ర సలహామండలి ఈనెల 28 న ఇక్కడ సమావేశమవుతున్నది ఇప్పుడున్న వేతనాలు నిర్ణయించిన కనీస వేతనాలకంటె తక్కువగా వున్న చోట్ల ఇప్పుడున్న వేతనాలకు తగు రీతిగా వున్నచోట్ల, ఇప్పుడున్న వేతనాలకు తగురీతిగా, చట్ట ప్రకారం హక్కులకోరి పనివారిని కొంకించకుండా కొనడం, ఈచట్ట పథకాల వుద్దేశం



ప్రియ
హృదయానందకరి
కాదనం, అందం ఆకర్షణకు మరపురాని గుర్తుగా
ఈ సుగంధద్రవ్య సువాసనలు
ఆకేసుల హృదయాలలో
బహు కాలము
మెదలుచు వుండును
బెంగాల్ కెమికల్
కలకత్తా * బొంబాయి * కాన్పూరు

ఇప్పటి లోటుపాట్ల సవరణకు భారత కాంగ్రెస్ ఆలోచన

తిరుపతి యువజనమహాసభలో కార్యదర్శి శ్రీ చంద్రికి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

తిరుపతి, సెప్టెంబరు 25

అఖిలభారత కాంగ్రెస్ సంఘం నవంబర్‌లో కన్యాకుమారివద్దనమావేశమైనప్పుడు ప్రస్తుతలోపాలను సవరించటాన్ని గురించి పరిశీలిస్తుందని ఇక్కడ జరుగుతున్న అఖిలభారత యువజన కాంగ్రెస్ మహాసభ తుదినమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చంద్రికి తెలియజేశారు. ఈ సమావేశానికి శ్రీ బ్రిజ్ మోహన్ అధ్యక్షత వహించారు

శ్రీ చంద్రికి యింకా యీ విధంగా చెప్పారు "రెండు ప్రణాళికలు అమలు జరిగినతరువాత కూడా పరిస్థితి మారలేదు ధనికులు మరింత ధనికులు అవుతున్నారు, పేదలస్థితి అంతకంతకు దుర్భరం అవుతున్నది ఈ పరిస్థితి పోవాలి సంపద సమంగా పంపిణీ అయితే తప్ప మనకు దాలాచిక్కులు ఎదురౌతూనే ఉంటుంది మనము ధైర్యం వహించి ప్రస్తుత స్థితిగతులను వివరంగా అభివృద్ధి పరచవలసిందే అలా చేయాలంటే కాంగ్రెస్ తన శక్తుల్ని పెంచుకోవాలి

కాంగ్రెస్‌లో పరిస్థితులు ఎలాంటి పరిణామాలు జరుగుతున్నదీ మనందరికీ తెలుసు మార్పు పంపిణీలో ఏమి పరిణామించినప్పటికీ దాని పరిణామాలు యువజన సంస్థలో గూడా కనిపిస్తాయి ఉద్యోగకరంగాను, ప్రయోజనకరంగాను ఉండేటట్లు సంస్థను మనము పునర్నిర్మించాలి యువజనులు సేవాభావంతో ముందుకు రావాలి యువజన కాంగ్రెస్ పార్టీ పెంటరీ పనిని గురించి అలోచించకుండా మార్గదర్శకమైన కార్యక్రమాలు రూపొందాలి కేడరుకనిపిస్తున్న విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటించాలి పదభారతి విద్యార్థులకు కృషి చేయాలి" అని శ్రీ భక్తవత్సలం హెచ్చరించారు

తీర్మానాలపై చర్చ

నిన్నటి ఈ సమావేశతీర్మానాలను చర్చకు తీసుకున్నది మద్రాసు అంతరంగాళాధ్యక్షులు శ్రీ భక్తవత్సలం క్రింద్రిటిరి శ్రీ యిం ఫకూ పేశంలో కూటాడతూ వ్యక్తిగత తిరుపతి చక్కని దృష్టిమతిగనీ, యీ మహాసభను యిక్కడి జరుపటం అన్ని విధాలా తగి ఉన్నదనీ అన్నారు సమస్త ప్రాంతీయులు సమగ్రంగా కలాలయాలు నిర్మించి కాత్మిర్ మంచి కార్యకర్తలను తరలించి యాత్రలు చేశారు వేళాన్ని సభలలోనే పక్షంలో వ్యాపారిత్యం నిలబడగు యువకులు మంగళకరమైన పనికి కృషి చేయాలి అని శ్రీ భక్తవత్సలం హెచ్చరించారు

అవినీతి నిరోధక శాఖ

ఆరుగురు ఉద్యోగులపై కేసులు

విజయవాడ, సెప్టెంబరు 26 అవినీతి నిరోధక శాఖ ఆరుగురు ఉద్యోగులపై కేసులు నమోదు చేసినట్టు ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలిపారు

మఫత్‌లాల్ గ్రూప్

అందాలు చిందే చోటుకు ఆడిగి రండి
కేంబ్రిక్స్, మల్లులు, లానీలు
న్యూ నర్రాక్ (నర్రాక్) అహమ్మదాబాద్ న్యూ నర్రాక్ పరియాడ్, స్టాండర్డ్, బొంబాయి స్టాండర్డ్ (న్యూవైశా) బొంబాయి స్టాండర్డ్ దివాన్ పనూన్ బొంబాయి, పనూన్ (న్యూయూనియన్) బొంబాయి మారత్ కాటన్, మారత్ పవర్‌లూమ్ పవ్‌సారి గగల్‌భాయ్ జాట్ కలకత్తా ఇండియన్ డైస్టఫ్, బొంబాయి.
Graphic MP 88

నేడే బాబూ మూవీస్ వారి
మంచిమనసులు
రజతోత్సవం
ఈ విజయానికి కారకులైన మీకు, ఈ పెండుపండుగనాడు
మేమందరం నిండుమనసులతో మరోసారి
కృతజ్ఞతాభివందనలు అర్పిస్తున్నాము
సి సుందరం
సావిత్రి గణేశన్
పద్మనాభ
వి మధుసూదనన్
గుణశీల
సూర్యకాంతం
నిర్మాత సి సుందరం ● దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు ● శ్రీ ఫిలింస్ విడుదల
NVKR

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor S Sambhu Prasad. Phone Madras 22244 & 21747 Hyderabad. 5703